


ఆర్‌టిసి కార్మికుల హక్కుల కోసం పోరు మెయిన్‌లో..


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 15 జూన్, 2024 | పేజీలు : 4




## కొనసాగుతున్న ఇంటింటి సర్వే

**ప్రజాపక్షం/యాదాద్రి :** అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, మిషన్ భగీరథ ఇంటింటి సర్వే పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో మండల స్పెషల్ ఆఫీసర్లు, మండల అభివృద్ధి అధికారులు, మండల పం చాయితీ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబంధించి కనీస వసతులైన త్రాగునీరు, మైనర్ రిపేర్లు, కిటికీలు, తలుపుల రిపేర్లతోజిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎకృష్ణన్, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పాపారావు, మండల స్పెషల్ ఆఫీసర్లు,ఎంపిడిఓలున్నారు.



## చండూరును అభివృద్ధి చేస్తా

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీని రానున్న రోజుల్లో అన్నిరంగాలలోఅభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీ తీర్చిదిద్దుతానని మునుగోడు ఎంఎల్‌ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చండూరులో అభివృద్ధి పనులను పరిశీలించారు. చండూరు మున్సిపాలిటీలో నత్తనడకన సాగుతున్న రోడ్డు విస్తరణ, అండర్ డ్రైనేజీ పనులను ఎంఎల్‌ఎ జోరువాన కురుస్తున్న అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం గెస్ట్‌హౌస్‌లో మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంట్రాక్టర్‌తో అబివృద్ధి పనులపై సమీక్షించారు. రోడ్డు విస్తరణ వెడల్పు 100 ఫీట్లు ఉండే విధంగా,అండర్ డ్రేనేజీ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.మున్సిపల్‌వైస్‌చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మున్సిపల్ కమీషనర్ వెంకటమణికరణ్, అధికారులు, అనంత చంద్రశేఖర్, కొరిమి ఓంకారం, పల్లెవెంకన్న,కోడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## నైపుణ్యాల అభివృద్ధికి చర్యలు

**ప్రజాపక్షం /నల్లగొండ ప్రతినిధి :** నల్లగొండ జిల్లాలో అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగానైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో విహబ్ ద్వారా నల్లగొండ జిల్లాలో నైపుణ్యాల అభివృద్ధిపై సంబంధిత అధికారులతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చర్చించారు. జిల్లాలో నిమ్మ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధికి, అదేవిధంగా మట్టి కుండలు, బాటిళ్ల తయారీకి అవకాశాలు ఉన్నాయని, అదే విధంగా ఇతర రంగాలలో నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. వి హబ్ ప్రోగ్రామ్ మేనేజర్ ఊహ, వి హబ్ డైరెక్టర్ నల్గొండ జిల్లా లో స్వయం సహాయక మహిళా బృందాలు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు, మధ్యలో బడి మానేసిన వారు, అదే విధంగా ఉద్యోగాలకు సిద్ధంగా ఉన్న వారు విద్యార్థులకు వివిధ రకాల శిక్షణను ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వం ఇదివరకు రూపొందించిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోగ్రాం కింద కార్యక్రమాలను చేపట్టి నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆస్కారం ఉందని తెలుపగా, మంత్రి మాట్లాడుతూ వారం రోజు పది రోజుల్లో ఐటీ టవర్లో శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించాలని, అవసరమైతే రుణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కలెక్టర్ దాసరి హరిచందన, అదనపు కలెక్టర్లు టీ. పూర్ణచంద్ర ,జె. శ్రీనివాస్, తదితరులున్నారు.




## డ్రగ్స్ నియంత్రణకు కృషి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** మాదకద్రవ్యాల నియంత్రణకు జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టాల్సిన చర్యలపై జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డేతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం పట్ల కలిగే నష్టాలపై యువతకు అవగాహన కల్పించాలన్నారు. సూర్యాపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే మాట్లాడుతూ జిల్లాలోని అన్ని చెక్ పోస్టుల వద్ద వాహనాలను చెక్ చేయాలని, డ్రగ్స్, గంజాయి వంటి పదార్థాలు రవాణను అరికట్టాలని ఆర్టిఐ అధికారులు, ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు చెక్ పోస్టులను పటిష్టంగా చెక్ చేయాలన్నారు. పశువుల రవాణా నియంత్రించేందుకు చెక్ పోస్టుల వద్ద పశుసంవర్ధక శాఖ అధికారులను నియమించాలన్నారు.

# ధరణి దరఖాస్తులు 2,3 రోజుల్లో పరిష్కరిస్తా

ప్రజాపక్షం /నల్లగొండ : ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నిటిని రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని ,డేటా కరెక్షన్ కు సంబంధించిన దరఖాస్తులను 15 రోజులలో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ దాసరి చందన రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ కు తెలిపారు.శుక్రవారం ధరణి, రాష్ట్ర ప్రజావాణి దరఖాస్తుల పెండింగ్ పై రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ అన్ని జిల్లాల కలెక్టర్లు,రెవెన్యూ అధికారులతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నల్లగొండ జిల్లాకు సంబంధించి ధరణి పెండింగ్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన మాట్లాడుతూ కోర్ట్ కేసులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను రెండు, మూడు రోజుల్లో పరిష్కరిస్తామని, డేటా సవరణకు సంబంధించినవి15 రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు.కొన్ని దరఖాస్తుల పై క్షేత్రస్థాయిలో ఇదివరకే తనిఖీ చేయడం జరిగిందని, సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరిస్తామని ,స్కానింగ్ సమస్యల వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నట్లు ఆమె తెలిపారు. ధరణి దరఖాస్తుల పరిష్కారమై ప్రతిరోజు తహసిల్దారులు ఆర్డీవోలతో సమీక్షిస్తున్నానని, వెంటనే అన్ని దరఖాస్తులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్‌డిఓలు, తహసిల్దారులు, ఉన్నారు.

## నిబంధనలు పాటించని పాఠశాలలకు పర్మిషన్లు రద్దు చేయాలి



ప్రజాపక్షం/దేవరకొండ : విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేస్తున్న ప్రైవేటు పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు చందునాయక్ అధికారులను కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో 20 శాతం పేద విద్యార్థులకు విద్య అందించాల్సి ఉ ండగా పట్టించుకోకుండా ప్రైవేట్ యజమాన్యాలు దోపిడికి పాల్పడుతున్నాయని ఇది ఇలా ఉండగా బస్సులు పర్మిషన్లు లేకుండా ఫిట్‌నెస్ కూడా చూసుకోకుండా పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగు నాగరాజు, కృష్ణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలి



ప్రజాపక్షం/చౌటుప్పల్ : చౌటుప్పల్ మండలంలోని ఎస్.లింగోటం, చిన్నకొండూరు,మందోళ్ళగూడెం,సింగరాయ చెర్వు,నేలపట్ల,తాళ్ళసింగారం గ్రామాల మీదుగా వెళ్తున్న త్రిపుల్ ఆర్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని ఆయా గ్రామాల రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు చౌటుప్పల్ ఆర్డీఓ కు వినతి పత్రం అందజేశారు. చిన్నకారు రైతులు ఎక్కువగా ఉండడం వల్ల రోడ్డు నిర్మాణంలో ఉన్న భూమిని కోల్పోవడంతో రైతులు రోడ్డు మీద పడే పరిస్థితి ఉందని వాపోతున్నారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ఇస్తున్న నష్ట పరిహారం బహిరంగ మార్కెట్ విలువకు చాలా తక్కువ ఉందని చెప్తున్నారు. భూమికి భూమి అయిన ఇవ్వాలి లేదంటే మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని లేని పక్షంలో రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య శిక్షణ సర్టిఫికెట్ పంపిణీ




ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : నల్లగొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాల, చర్లపల్లిలోని ఎస్సీ ఎస్టీ విభాగానికి చెందిన 100 మంది అమ్మాయిలకు సినిమాటోగ్రఫీ నైపుణ్య శిక్షణ కోర్సులు నిర్వహించిన నిలగిరి నిపుణా ప్రోగ్రాం సర్టిఫికెట్ పంపిణీ శుక్రవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాల ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో నిర్వహించడం జరిగింది. సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి , జిల్లా ఎస్పీ దీప్తి , మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస రెడ్డి, స్పేస్ అకాడమీ చైర్మన్ శశి ప్రీతం, నటుడు వైభవ్ సూర్య ఇతర ప్రముఖులు, సాంఘికసంక్షేమ గిరిజన సంక్షేమ విభాగాల అధికారులు,డిఆర్‌డిఏ పాజెక్ట్ డైరెక్టర్ , కళాశాల ప్రిన్సిపాళ్లు, మేనేజ్‌మెంట్, విద్యార్థులు, మహిళా సమాఖ్య గ్రూపులు, గ్రామీణ అభివృద్ధి నైపుణ్య శిక్షణ కేంద్రం విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ఇబ్బందులు రానివ్వొద్దు




ప్రజాపక్షం/వేములపల్లి : అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పుట్టల సునీత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులు తమ శాఖల వారీగా నివేదికలు చదవగా పలు అంశాలపై చర్చలు నిర్వహించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ వర్షాకాలం సమీపించినందున సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను చైతన్యవంతులుగా చేసి వ్యాధుల బారిన పడకుండా వైద్యాధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారికి అందినప్పుడే మండలం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పి ఎ సి ఎస్ చైర్మన్ గా ఎన్నికైన జడ రాములు యాదవ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇరుగు మంగమ్మ, వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని, ఎంపిడిఓ శారదా దేవి, వైద్యాధికారి సుచరిత, ఏవో రుసేంద్రమని, డీటీ కోటేశ్వరి, ఏఈలు ఆదినారాయణ, నాగరాజు, చిన్ని నాయక్, పశువైద్యాధికారి మిరియాల సందీప్, ఎంపీఓ లలిత,ఏపిఎం నసీరుద్దీన్, ఏపీవో మీరాజుద్దీన్ ఎంపిటిసిలు చల్లబట్ల చైతన్యరెడ్డి ,పల్లా వీరయ్య, శ్రీరామ్ రెడ్డి, రాములమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ పనుల తనిఖీ



ప్రజాపక్షం/నల్లగొండ : నల్లగొండ జిల్లా కేంద్రంలో మర్రిగూడ ఫ్లైఓవర్ పనులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తక్షణమే కుడి వైపు 3 లైన్ల పనులను పూర్తి చేసి నెలలోపు ట్రాఫిక్ ని సైతం అనుమతించాలని సిక్స్ లైన్ ఫ్లైఓవర్ పనులకు సంబంధించి మిషన్ భగీరథ వాటర్ పైపులైను తక్షణమే మార్చాలన్నారు. అలాగే టెంపరరీ స్లాబ్స్ పూర్తి చేయాలి మిగిలిపోయిన ల్యాండ్ అక్విజేషన్ పనులను తక్షణమే పూర్తి చేసి చెల్లింపులు చేయాలని, త్వరితగతిన పనులు పూర్తి చేసే విషయమై జిల్లా కలెక్టర్, రోడ్లు భవనాల శాఖ అధికారులకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రోడ్లు భవనాల శాఖ మధుసూదన్ రెడ్డి ,ఎస్ ఈ రాజేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## రైతులకు కొత్త రుణాలు అందించాలి




ప్రజాపక్షం / మిర్యాలగూడ : స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ రుణపరిమితిని పెంచి రైతులకు కొత్త రుణాలు అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని అవంతీపురం కెనెరా బ్యాంక్ ఎదుట ధర్నా చేపట్టి ఆయన మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు కొత్త రుణాలను అందించడంతోపాటు ఇచ్చిన హామీ మేరకు రైతులకు ప్రభుత్వం వెంటనే రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు కొత్త రుణాలు అందించకపోవడంతో వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు కొత్త రుణాలను అందించడంతోపాటు రుణమాఫీని చేసి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, పోలెపల్లి గోవిందరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చౌడాని వెంకన్న, వీరారెడ్డి, నాగేశ్వర్‌రావు, లింగయ్య, ఆశీర్వాదం, రవి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ డిక్కిలో ఉన్న 80 వేలు చోరీ



ప్రజాపక్షం/నల్లగొండ : నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రకాశం బజారులో ఘరానా దొంగలు చెలరేగిపోయారు. పిల్లల చదువు కోసం తిప్పర్తి మండలం పెద్ద సూరారం గ్రామానికి యూనియన్ బ్యాంక్‌లో నుంచి 80 వేల రూపాయలు విత్ డ్రా చేసుకొని బైక్ డిక్కిలో భద్రపరిచాడు. తన కూతురు కోసం బ్యాగ్ తీసుకుందామని బైక్ పక్కన ఆపి షాప్‌లోకి వెళ్లగానే అతని బైక్ వద్ద ఇద్దరు వ్యక్తులు గొడుగు అడ్డంపెట్టి తన బైక్ డిక్కిలాక్‌ని పగలగొట్టి 80వేల రూపాయలు చాకచక్యంగా కొటేశారు. వెంటనే తన కూతురు డయల్ 100కి కాల్ చేసింది. స్పందించిన పోలీసులు అక్కడి స్థానిక వన్ టౌన్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐ శంకర్ వారి సిబ్బంది స్థలానికి చేరుకొని దొంగతనం చేసిన వ్యక్తుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సిసి పుటేజిని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. డబ్బు కోల్పోయిన వ్యక్తి రోదన మిన్నంటింది.

## రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్‌కు అవార్డు




ప్రజాపక్షం /నల్లగొండ : ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో జిల్లాలోని వివిధ విభాగాల్లో రక్తదాతలకు మెగా రక్తదానం శిబిరాలు నిర్వహించిన సంస్థలు విద్య సంస్థలకు తెలంగాణ రాష్ట్రం గవర్నర్ సెక్రెటరి వైస్ చైర్మన్ బుర్ర వెంకటేశ్వర్లు చేతుల మీదుగా రాజ్ భవన్ సంస్కృతి హాల్‌లో అవార్డ్స్ అందజేశారు. నల్లగొండ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ రాష్ట్రస్థాయిలో అత్యధిక బ్లడ్ యూనిట్స్ సేకరించినందుకుగాను జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి జిల్లా యూత్ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి లు అవార్డు అందుకున్నారు. అదేవిధంగా రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ అజయ్ మిశ్రావ్ చేతుల మీదుగా రెడ్ క్రాస్‌కి అత్యధిక యూనిట్స్ అందించిన కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ గుమ్మల మోహన్ రెడ్డి జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ నుండి స్థానిక డి.ఎస్.పి కొలను శివరాం రెడ్డి, ఎన్‌జి కాలేజ్, ఎన్‌సిసి కోఆర్డినేటర్ సి హెచ్ సుధాకర్ లు రాజ్ భవన్‌లో అవార్డు అందుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ప్రజాపక్షం/నల్లగొండ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, సర్కారు కొలువులు వస్తాయని పెద్దలు ఎప్పుడూ చెబుతూ ఉంటారు. అదేవిధంగా లక్షల్లో ఫీజుల భారం మోయలేక ఇప్పటికీ కొన్నిచోట్ల గ్రామస్తులు తమ బడులను కాపాడుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే నల్లగొండ మండలం అప్పాజిపేటలోని ప్రాథమిక , ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం వినూత్న రీతిలో కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులు ఉన్నత పాఠశాల గేటు వద్దకు రాగానే పాఠశాలలోని విద్యార్థులు , ఉపాధ్యాయులు చప్పట్లు , కేరింతలతో వెలుకం చెబుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు శైలజ , మల్లికార్జున్ , ఉపాధ్యాయులు మీనయ్య, జనార్ధన్ , ధనలక్ష్మి, నాగమణి , సుమ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21 వరకు ఆసరా పింఛన్లు పంపిణీ

ప్రజాపక్షం/నల్లగొండ : జిల్లాలో ఆసరా ఫించన్ పొందుతున్న ఫించన్‌దారులు నేరుగా సంబంధిత పోస్టల్‌శాఖ వద్దకు వెళ్లి ప్రభుత్వం ఇస్తున్న ఫించన్‌ను పూర్తి స్థాయిలో పొందాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని తెలిపారు. ఈ నెల 14 నుంచి 21 వరకు ఫించన్లు పంపిణీ చేయబడుతుందన్నారు. జిల్లాలో వృద్ధాప్య, వితంతు, వికలాంగ, చేనేత, కల్లుగీత, ఒంటరి మహిళలు ఫించన్లు పొందుతున్నారని, వికలాంగులకు రూ.3016 కాగా, మిగతా వారికి రూ.2016 చెల్లించడం జరుగుతుందని, ఇట్టి డబ్బులను 16 రూపాయలతో సహా పోస్టల్ సిబ్బందిని అడిగి పొందాలని సూచించారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి భూ సమస్యల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎఏ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం పెండింగ్ ధరణి దరఖాస్తులపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లతో హైద్రాబాద్ నుండి భద్రాది కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల వారిగా పెండింగ్ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వాటిని సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి కలెక్టర్, ఆర్‌డిఓలు, తహసీల్దార్లు వాటిని పరిశీలించి పూర్తి చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ రకాల భూ సమస్యల పెడింగ్ ధరణి దరఖాస్తులు 7093 ఉన్నాయని, వాటిని పది రోజుల్లో పరిష్కరిస్తామని వివరణ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఆర్‌డిఓలు వేణుమాధవ్, తహసీల్దార్లు శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, సంఘ మిత్ర పర్యవేక్షకులు సుదర్శన్ రెడ్డి, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## సీతా మెమోరియల్ పబ్లిక్ స్కూల్‌పై విచారణ



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రంలో గల సీతా మెమోరియల్ పబ్లిక్ స్కూల్‌పై గత కొన్ని రోజులుగా పత్రికల్లో వస్తున్న కథనాలపై విచారణ నిమిత్తం మండల విద్యాధికారి సైదానాయక్ శుక్రవారం పాఠశాలలో విచారణ నిర్వహించడం జరిగింది.విచారణలో భాగంగా 2019లో సెక్షన్ బి అనుమతుల కోసం అసలు బ్లాక్ బికి గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా ఫేక్ ఎన్‌వోసి తయారు చేయించి అనుమతులు పొంది దర్జాగా స్కూల్ నిర్వహిస్తున్నారని మండల కేంద్రానికి చెందిన యువకులు లిఖితపూర్వకంగా ఎంఈవోకు ఫిర్యాదు చేయడం జరగింది. దీంతో ఎంఈవో మూడు రోజుల్లోగా 2019 ఎన్‌వోసి బ్లాక్ బి బిల్డింగ్ సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాలని లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్కూల్ యజమాన్యానికి నోటీస్ జారీ చేశారు.వచ్చే మంగళవారం రోజున దీనిపై ఎంపిడివో, డిఈవోతో సమగ్ర విచారణ ఉంటుందన్నారు.ఎటువంటి తప్పుదొవ పట్టకుండా విచారణ ఉంటుందని ఆయన తెలిపారు.

## అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్ సీజ్



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండలంలోని చింతిర్యాల గ్రామంలో కొంత మంది వ్యక్తులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కృష్ణానది నుండి అక్రమంగా ఇసుకను తరలించి నిల్వచేసిన 72 ట్రాక్టర్ల ఇసుక డంపును శుక్రవారం స్థానికుల సమాచారంతో ఆర్‌ఐ సైదా, మండల తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, జీపీ సిబ్బంది కుతుబుద్దిన్‌లు గ్రామానికి చెందిన చంద్రారెడ్డి, పిచ్చయ్య, వెంకట్‌రెడ్డి సమక్షంలో పంచనామా చేసి ఇసుక డంప్‌ను సీజ్ చేశారు.

## నారాయణ పాఠశాల ఎదుట ధర్నా



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధికంగా ఫీజుల రూపంలో, పుస్తకాలు, యూనిఫాం రూపంలో దోపిడిపి పాల్పడుతున్న పట్టణంలోని నారాయణ పాఠశాల ఎదుట బీసీ యువజన సంఘం నాయకలు ధర్నా చేపట్టి పాఠశాలలోని పుస్తకాల గదిని సీజ్ చేయించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడిని విద్యాశాఖ అధికారులు అరికట్టకపోవడంతో వారు ఇష్టానుసారంగా ఫీజులతోపాటు పుస్తకాల, యూనిఫాంల భారాన్ని తల్లిదండ్రులపై వేస్తుండడంతో వారికి భారంగా మారిందన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడిని అరికట్టాలని లేకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, వెంకటేష్‌గౌడ్, తాళ్లపల్లి సురేష్, అర్లపూడి శ్రీను, చిలుకల మురళియాదవ్, సిద్ధం రాజు, గంగాధర్, ఉపేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెటర్నరీ సబ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి




**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో వెటర్నరి సబ్ సెంటర్లను ఏర్పాటు చేసి మూగ జీవాలను కాపాడాలని సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలో దాదాపు 70వేలలకు పైగా గొర్రెలు, మేకలు, 8 వేలకు పైగా బర్రెలు, ఆవులు ఉన్న నేపథ్యంలో మూగ జీవాలకు వైద్యం అందించేందుకు వెటర్నరీ సబ్ సెంటర్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లయితే రైతులకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. గతంలో వస్తాకొండూరు, వెల్మజాల గ్రామాలలో వెటర్నరీ సబ్ సెంటర్లకు ప్రతిపాధనలు పంపిన నేపథ్యంలో నేటికి వాటి ప్రతిపాధన అలానే ఉందని అదే విధంగా వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రైతులకు కొత్త రుణాలు అందించాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట :** స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ రుణపరిమితిని పెంచి రైతులకు కొత్త రుణాలు అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బ్యాంక్‌ల ఎదుట ధర్నా చేపట్టి ఆయన మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు కొత్త రుణాలను అందించడంతో పాటు ఇచ్చిన హామీ మేరకు రైతులకు ప్రభుత్వం వెంటనే రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు కొత్త రుణాలు అందించకపోవడంతో వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు కొత్త రుణాలను అందించడంతోపాటు రుణమాఫీని చేసి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్షుడు గన్నెబోయిన విజయభాస్క్, నాయకులు కందుల హనుమంతరెడ్డి, గాదె నరేందర్, బావండ్లపల్లి బాలరాజు, నీల అయిలయ్య, అంబటి సురేందర్‌రెడ్డి, శ్రీను, శ్రవణ్, శేఖర్, అంజయ్య, సైదులు, నరసింహా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఆర్ బాధితులకు ఇచ్చిన హామీలను అమలుపర్చాలి

**ప్రజాపక్షం/వలిగొండ :** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నాటి ఎంపీ నేటి స్థానిక జిల్లా మంత్రి భువనగిరి ఎమ్మెల్యే, ఎంపీలు త్రిబుల్ ఆర్ బాధితులకు మేము అధికారంలోకి వస్తే అలైన్మెంట్‌ను మారుస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణం కోసం ముందు చేసిన అలైన్మెంట్ను మార్చి చిన్న సన్నకారు రైతులకు చెందిన భూములను కోల్పోయే విధంగా రోడ్డు నిర్మాణం కోసం చేర్పులు, మార్పులు చేసిందన్నారు. ఇప్పటికైనా స్థానిక జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు వెంటనే స్పందించాలని అలైన్మెంట్ను మార్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## ప్రజాసమస్యలను పరిష్కరిస్తున్న పంచాయతీ కార్యదర్శి



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** ప్రజా సమస్యలే పరిష్కారంగా మండలంలోని అవంతీపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి సోమిడి గాయత్రిరెడ్డి పనిచేస్తున్నారు. గ్రామంలో మిషన్ భగీరథ నీటి సమస్య తలెత్తడంతో ప్రజల ఇబ్బందులను గమనించిన కార్యదర్శి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నీటి సమస్యలను పరిష్కరించింది. శుక్రవారం అవంతీపురం గ్రామంలో మిషన్ భగీరథ ఇంటింటి సర్వే నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరి శర్మ పాల్గొని సర్వేను త్వరగా పూర్తి చేసిన కార్యదర్శిని ఆయన అభినందించారు.

## వ్యాపారులకు జరిమానాలు

**ప్రజా పక్షం/ హాలియా :** హాలియా మున్సిపాలిటీలోని అంగడి బజార్లో రహదారుల ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్న వారిపై మున్సిపల్ అధికారులు కొరడా ఝుళిపించారు. శుక్రవారం హలియా మున్సిపాలిటీలోని అంగడి బజార్లో చిరు వ్యాపారం చేస్తున్న కొందరు వ్యాపారులు రహదారిని ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇటువంటి వారిపై హాలియా మున్సిపల్ కమిషనర్ మున్వర్‌అలీ ఆధ్వర్యంలో రహదారి ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్న వ్యాపారులకు జరిమానాలు విధించారు. వారితోపాటు హాలియా ఎస్‌ఐ సతీష్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బుడియ బాపుని దర్శించుకున్న ఎంఎల్‌ఎ



**ప్రజాపక్షం / తిరుమలగిరి సాగర్ :** మండలంలోని రంగుండ్ల గ్రామంలో బుడియ బాపుపెద్ద పూజ ఉత్సవాలు ఆంగోత్ భగవాన్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా శుక్రవారం ఎంఎల్‌ఏ జయవీర్ రెడ్డి బుడియ బాపుని దర్శించికొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించు కోవాలని అన్నారు . ఆయన వెంట ఆంగోత్ బాలాజీ నాయక్ ,కర్నాటి లింగారెడ్డి , తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి , గడ్డం సాగర్ రెడ్డి ,ఆంగోత్ బాలునాయక్ ,ఆంగోత్ పాండునాయక్ , శంకర్ నాయక్ ,ఆంగోత్ లక్ష్మ నాయక్ తదితరులు ఉన్నారు.

## దళిత సమ్మేళన కరపత్రాలు విడుదల



**ప్రజాపక్షం/ హాలియా :** ఈ నెల 21వ తేదీన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నిర్వహించే దళిత సంక్షేమ సభను విజయవంతం చేయాలంటూ ఆ సంఘం నాయకులు శుక్రవారం హాలియాలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోలే రవి , సాగర్ నియోజకవర్గం అధ్యక్షులు లింగాల ప్రభాకర్ లు మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి నిరంతరం తమ సంఘం పనిచేస్తుందని చెప్పారు. దళిత సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ప్రసంగాలను చైతన్య పరుస్తూ ప్రభుత్వాలు ఆ వర్గాలకు అందించాల్సిన మౌలిక వసతులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఆ హక్కులను సాధించేందుకు పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈనెల 21వ తేదీన నల్లగొండలో నిర్వహించే దళిత సమ్మేళన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బ కోటేష్, దుబ్బ సుధాకర్, రాములు, పగిడిమర్రి రామయ్య, గాలిమెట్టి మల్లయ్య తదితరు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాపక్షం/చౌటుప్పల్ : పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన కోనసాగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చౌటుప్పల్ మునిసిపల్, మండలంలోని ఆయా గ్రామాల్లోని 64 మంది లబ్దిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన కళ్యాణలక్ష్మీ ,షాదీముబారక్ చెక్కులను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కాంగ్రెస్ నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,బొయ దేవేందర్, సుర్వి నర్సింహ్మా, జాల మల్లేష్,మునుగాల శివాజీ రెడ్డి, మునుగాల ప్రభాకర్ రెడ్డి,సుర్కంటి వెంకట్‌రెడ్డి, ఉదరి నర్సింహ్మా తదితరులు పాల్గోన్నారు.



## చిరువ్యాపారులు ఫుట్‌పాత్ ఆక్రమిస్తే చర్యలు

ప్రజాపక్షం/కోదాడ : చిరు వ్యాపారులు ఫుట్‌పాత్ ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తెలిపారు.శుక్రవారం పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన చిరువ్యాపారుల ఫుట్‌పాత్ ఆక్రమణలను క్రమబద్ధీకరించి మాట్లాడారు. ఫుట్ ఆక్రమణలతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందన్నారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వ్యాపారాలు నిర్వహించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయన వెంట ట్రాఫిక్ సిబ్బంది ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ ఖయ్యూం, హోంగార్డు శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అవీనితిపై విచారణ జరపాలి



ప్రజాపక్షం/చౌటుప్పల్ : చౌటుప్పల్ చేనేత సహకార సంఘంలో పర్సన్‌ఇంచార్జీ, పాలకవర్గం అవినీతికి పాల్పడిన విషయంలో విచారణ జరపించాలని చేనేత కార్మికులు శుక్రవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు గోశిక స్వామి, గుర్రం నర్సింహ్మా, గోశిక రవి, వనం ధనంజయ్య, పిల్లలమర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను తరలించొద్దు



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : భువనగిరి పట్టణంలో ఉన్న అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ని తరలించొద్దని బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బల్‌రాం అన్నారు. శుక్రవారం బిజెవైఎం ఆద్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బల్‌రామ్ మాట్లాడుతూ అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ని భువనగిరి పట్టణంలోనే ఉండేటట్టు చూడాలని అన్నారు. కనీస వసతులు లేని మారుమూల ప్రాంతానికి తరలించడం సబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ నాయకులు బూరుగు మణికంత, మంగు నరసింహారావు, బట్టు క్రాంతి, కొలిచెలిమి మల్లికార్జున్, నాగు నరేష్, రత్నపురం శ్రీశైలం, కట్కమోజు ఉషా కిరణ్, ఎదగాని సంతోష్, కల్లూరి జహంగీర్, కుమ్మరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ రెడ్‌క్రాస్ అవార్డులు అందుకున్న ప్రతినిధులు



ప్రజాపక్షం/మోత్కూర్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల శాఖలో ఎంతోకాలంగా రక్త దానాలను ప్రోత్సహిస్తున్న జిల్లా డైరెక్టర్ ఎస్ఎన్ చారి, స్థానిక ప్రజాభారతి విశ్రాంత ప్రధాన కార్యదర్శి టి.ఉప్పలయ్యలు శుక్రవారం హైదరాబాద్ రాజభవన్‌లో రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన, ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ మిశ్రా(ఐఏఎస్), రెడ్ క్రాస్ రాష్ట్ర వైస్ చైర్మన్, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం(ఐఏఎస్) గారల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో మోత్కూరు రెడ్ క్రాస్ శాఖ పక్షాన సేవలందించినందుకు రాష్ట్ర రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ మరియు వైస్ ప్రెసిడెంట్ వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టియాన్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ మదన్మోహన్, ఏవో కోటిరెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మి నరసింహ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు , సద్ది వెంకట్రెడ్డి , జిల్లా కోశాధికారి దేవనక అంజయ్య, జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు బీసు మత్స్యగిరి పాల్గొన్నారు.

## ఆట పాటలతో అంగన్‌వాడీ విద్య




ప్రజాపక్షం/మోటకొండూరు : ఆట పాటలతో 5 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్ వాడి కేంద్రాలలో విద్యను అందిస్తున్నట్లు, 5 సంవత్సరాల లోపు పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపవద్దని అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఐసిడిఎస్ పిడి క్రిష్ణవేణి అన్నారు. ఆమే శుక్రవారం మోటకొండూర్ మండలంలోని అమ్మనబోలులో అంగన్వాడి బడి బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ గర్బినీ స్త్రీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రంలో అందించే సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ, సూపర్వైజర్ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, సంఘ బంధం అధ్యక్షురాలు నవనీత, అంగన్వాడీ టీచర్లు సిద్దమ్మ, బాగ్యలక్ష్మి , వసంత, ఆశా వర్కర్ సంతోష విబికె తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్‌లో స్వచ్ఛంద రక్తదానం




ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : ప్రపంచ రక్త దాత దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ భవన్లో జిల్లా రెడ్ క్రాస్ యూత్ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో నకిరేకల్ పట్టణానికి చెందిన బాణాల పద్మా వెంకట్ రెడ్డి 12 వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కట్టంగూరు మండలం బొల్లెపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ వృత్తి చేస్తున్న యువకులు ఊట్కూరు చందు పందుల రమేష్ యువకులు స్వచ్ఛందంగా బ్లడ్ సెంటర్ వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి వారి అభినందిస్తూ ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకోవాలని సమాజంలో రక్తంతో బాధపడేవారు రోజురోజుకు పెరుగుతున్నారని వారి అవసరాలకు అనుగుణంగా ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యంగా చదువుకున్న యువతీ యువకులు ప్రజల్లో అవగాహన కల్పించాలని రక్తదాతను ప్రోత్సహించాలని జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చేస్తున్న సేవలకు గుర్తింపుగా రాష్ట్ర స్థాయిలో గవర్నర్ అవార్డులు తీసుకోవడం జరిగిందని సంస్థ సేవలకు సహకరిస్తున్న రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులకు రెడ్ క్రాస్ మెంబర్స్ కి యూత్ వాలంటీర్స్ కి జిల్లా ప్రతినిధులకు ప్రజలకి ప్రతి ఒక్కరు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ వాలంటీర్ ఎన్నమల్ల అంజయ్య, బాణాల వెంకట్ రెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్ మినాద్, సద్దాం హుస్సేన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో నూతన చిహ్నాన్ని రూపొందించాలి



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర నూతన చిహ్నాన్ని రూపొందించాలని ధర్మ సమాజ్ పార్టీ భువనగిరి మండల ఇంచార్జ్ వెలువర్తి శ్రీకాంత్ మహరాజ్ డిమాండ్ చేశారు. ధర్మసమాజ్ పార్టీ తరఫున ప్రభుత్వానికి పలు సూచనలు చేస్తూ, ప్రతిపాదన నమునా చిత్రాన్ని ఆమోదించాలని శుక్రవారం భువనగిరి మండల తహసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ధర్మసమాజ్ పార్టీ నమూనా ప్రతిపాదన చిత్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఉస్మానియా యూనివర్సిటీ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, పండగ సాయన్న, సమ్మక్క సారలక్క చిత్రాలు ఉన్నాయని తెలిపారు. అణగారిన వర్గాల పోరాట యోధుల స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఈ మహనీయులను చిహ్నంలో పొందుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల నాయకులు జమ్ముల శ్రీకాంత్, రాంబాబు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ అధికారుల తనిఖీలు




ప్రజాపక్షం/భువనగిరి : భువనగిరి పట్టణ శివారులో వివిధ పాఠశాలలకు సంబందించిన బస్సులను జిల్లా రవాణా శాఖ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పాఠశాలల యాజమాన్యాలు బస్సులకు ఫిట్ నెస్ పరీక్షలు చేయించాలని, సరైన అనుమతులతో పాఠశాల బస్సులను నడపాలని సూచించారు. ఫిట్నెస్ లేని రెండు బస్సులకు జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. ప్రైవేట్ స్కూలు యాజమాన్యాలు బస్సులకు ఫిట్నెస్ లేకుంటే యాదాద్రి జిల్లా ఆర్టిఏ ఆఫీసుకు వచ్చి ఫిట్నెస్ ని క్లియరింగ్ చేసుకోవాలని తెలిపారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఆనంద్ శ్యామ్ ప్రసాద్, ఎంవిఐ ఇమ్రాన్ కానిస్టేబుల్స్ శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, గౌసుద్దీన్, మల్లేష్ పాల్గొన్నారు.

## ఎంపి, ఎమ్మెల్యేలకు ఘన సన్మానం



ప్రజాపక్షం/బీబీనగర్ : భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై మొదటిసారి కొండమడుగు గ్రామానికి వచ్చిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ పంజాల ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామ మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, రంగా కృష్ణవేణి గోపాల్‌లు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కల్యాణం సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య, బీబీనగర్ ఎంపీటీసీ పంజాల రామాంజనేయులు గౌడ్, జమ్మిలాపేట ఎంపీటీసీ ఎరుకల విజయలక్ష్మి , పాండురంగన్ గౌడ్, సింగల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, గూడూరు నిఖిల్ రెడ్డి, గడ్డం బాల్‌రెడ్డి, కొమ్మిడి సుభాష్ రెడ్డి, కాట్లపల్లి గోపాల్ రెడ్డి, పంజాల శ్రీనివాస్ గౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.